# రికా వాల్యూ మ్యాగ్నెటిక్ వెంచర్‌లో సరసమైన ధరలకే ప్లాట్లు

## - అన్ని హంగులతో... మ్యాగ్నెటిక్ సిటీ వెంచర్
## - విమానాశ్రయానికి కేవలం 30 నిమిషాల్లోనే చేరుకోవచ్చు




**రాజాపూర్, మేజర్‌న్యూస్:** అందరికీ అందుబాటులో తక్కువ ధరల్లో ప్లాట్లను అందుబాటులోకి తెచ్చింది మ్యాగ్నెటిక్ సిటీ. బాలానగర్ మండల కేంద్రంలో జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న 22 ఎకరాలలో మొత్తం 331 ప్లాట్లను ఏర్పాటు చేశారు. 147 స్క్వేర్ యార్డ్స్ నుంచి 463 స్క్వేర్ యార్డ్స్ వరకూ పూర్తిస్థాయిలో వాస్తు ప్రకారం ప్లాట్లను ఏర్పాటు చేశారు. టీఎస్ రేరా, ముడా అనుమతులు, డిటిసిపి లేఔట్లతో ఈ నెంచర్ ను ఏర్పాటు చేశారు. రాజీవ్ గాంధీ ఎయిర్పోర్ట్ నుంచి 30 నిమిషాలు, ఆర్ఆర్ఆర్ నుంచి పదినిమిషాలు, బాలానగర్, బస్ స్టాప్ నుంచి రెండు నిమిషాలలోపు ఈ వెంచర్ దగ్గరకు సులభంగా చేరుకోవచ్చు. జడ్చర్ల నియోజకవర్గంలోని 1800 ఎకరాల్లో వివిధ అంతర్జాతీయ ఫార్మా కంపెనీలు మైక్రోసాఫ్ట్ ఇనిస్టిట్యూట్ కంపెనీలు ఉన్న పోలేపల్లి సెజ్ కు అతి సమీపంలో ఈ వెంచర్ కలదు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 9 గంటల వరకు ప్లాట్లను కొనుగోలు చేసే విధంగా ఏర్పాట్లు చేశారు నిర్వాహకులు. ప్లాట్లు కావలసినవారు 9848060645, 9966633779 నంబర్లకు ఫోన్ చేయవచ్చు అని యాజమాన్యం వెల్లడించింది.



## మల్దకల్ దేవాలయంలో భక్తుల సందడి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఆది శిలాక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం దేవాలయంలో అభిషేకాలు అర్చనలు నిర్వహించి వాల్మీకి పూజారులు అర్చకులు భక్తులకు అందుబాటులో ఉండి సేవలందించారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు ముసల్ గౌడ్ ఫిల్లింగ్ స్టేషన్ యజమాని రాలంపాడు నరసింహులు గౌడ్ దేవాలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాల్ని ఏర్పాటు చేసి భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ ప్రహల్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మ దేవాలయ కొబ్బరి కాయ, పూజా సామాన్లు వేలం

**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** నవాబుపేట్ మండలం పర్వతాపూర్ మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టెంకాయ 3180000 ,పూజ సామాగ్రి 1601000 రూపాయలు వేళంలో ఆంజనేయులు దక్కించుకున్నారు.పూల దండలు 566000 ఆనంద్ వేళంలో దక్కించుకున్నారు.గత సంవత్సరం కంటే ఎక్కువ వేళంలో రావడం వల్ల ఆలయ కమిటీ చైర్మన్ కార్యనిర్వహణాధికారి గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తామని భక్తుల సౌకర్యార్థం మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేళం లో దక్కించుకున్న వారికి కమిటీ సూచించిన నిబంధనలు పాటించాలి అని అన్నారు. సంబంధిత వస్తువులు టెంకాయ ఒక్క కొబ్బరికాయ 25 రూపాయలు,పసుపు కుంకుమ నిమ్మకాయ ఆగర్బత్తీలు గుమ్మడికాయ కేవలం 250 రూపాయలు మాత్రమే అమ్మాలని అన్నారు.పూల ముర 25 రూపాయలు, పువ్వుల దండా 120 రూపాయలు ఆలయం ఆవరణంలో వేలం పాడిన వారు ఈ ధరలకు మాత్రమే అమ్మగలరని కాకర్లపాడు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ధర్పల్లి అంజయ్య టెంకాయలు మరియు, పువ్వులు, ఆలయం పూజ సామాను ఆనంద్ లను నిబంధనలు పాటించాలి అని సూచించారు.

## హ్యాండ్ బాల్ జట్టు వైస్ కెప్టెన్ గా శంకర్ నాయక్



**జడ్చర్ల మేజర్‌న్యూస్ :** జాతీయ హ్యాండ్ బాల్ జట్టుకు వైస్ కెప్టెన్ గా జడ్చర్లకు చెందిన శంకర్ నాయక్ ఎంపికయ్యారు. తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల కరీంనగర్ లో నిర్వహించిన సీనియర్ పురుషుల 52వ ఇంటర్ డిస్ట్రిక్ట్ రాష్ట్ర స్థాయి టోర్నమెంట్, ఎంపికల్లో మహబూబ్నగర్ జిల్లా జట్టుకు కెప్టెన్ గా వ్యవహరించి ప్రతిభ కనబరిచిన శంకర్ నాయక్ జాతీయ హ్యాండ్ బాల్ జట్టుకు వైస్ కెప్టెన్ గా ఎంపిక అయ్యారు. మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండలం కోడ్గల్ జెడ్పి ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న శంకర్ నాయక్ ఈనెల 31 నుంచి వచ్చే నెల 4వ తేదీ వరకు బీహార్ రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో జట్టుకు వైస్ కెప్టెన్ గా ప్రాతినిద్యం వహించనున్నారు. ఇదిలా ఉండగా కోడ్గల్ జెడ్పిహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు మారెపల్లి శ్రీనివాసులు, తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు గోనె శ్యాంసుందర్, ప్రధాన కార్యదర్శులు శ్యామల, పవన్ కుమార్, మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షురాలు బాల త్రిపుర సుందరి, చైర్మన్ గోవింద నాయక్, అసోసియేట్ లు దూమర్ల నిరంజన్, సంఘ బాధ్యులు ఎం. డి. తఖీ , పాఠశాల ఉపాధ్యాయ దినోత్సవం ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## ఎన్నికల సిబ్బందికి పకడ్బందీగా శిక్షణ ఇవ్వాలి

### - కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్:** పార్లమెంటు ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి మాస్టర్ ట్రైనర్లు అన్ని అంశాలపై పకడ్బందీగా శిక్షణ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని ఎన్ ఐసీ మీటింగ్ హాల్లో ఎన్నికల మాస్టర్ ట్రైనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాస్టర్ ట్రైనర్లు ఎన్నికల సంఘం జారీ చేసిన ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలను క్షుణ్ణంగా చదవి, ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఆయా అంశాలపై పకడ్బందీగా శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఎం. నగేష్, మాస్టర్ ట్రైనర్లు, తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ సంక్షేమ పతకాలను ప్రజలలోకి తీసుకుపోవాలి

- మంత్రి జూపల్లి కృష్ణారావు
- నాగర్‌కర్నూలు పార్లమెంటు అభ్యర్థి మల్లు రవి గెలుపే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పని చేయాలి
: సిడబ్ల్యూసి మెంబర్ కొప్పుల రాజు
- మోడీ అన్యాయ ప్రభుత్వం నుంచి ప్రజలు విముక్తి కోరుతున్నారు
: కాంగ్రెస్ పార్టీ నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి మల్లు రవి
- 3 లక్షల మెజారిటీతో పార్లమెంటు అభ్యర్థిని గెలుపించుకుందాం
: జెడ్పి చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరిత
- లోక్‌సభకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పంపుదాం
: ఏఐసిసి కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్









**గద్వాల మేజర్‌న్యూస్ :** గద్వాల,అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ స్థాయి కన్వీనర్ల శిక్షణ శిబిరం జెడ్పి చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య మరియు ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సంపత్ కుమార్ అధ్వర్యంలో శనివారంనాడు గద్వాల జిల్లా కేంద్రంలోని కే.ఎస్.ఇవెంట్ హాలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎక్సేంజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,నాగర్ కర్నూలు పార్లమెంటు అభ్యర్థి మల్లు రవి, సి డబ్ల్యూ సి మెంబర్ కొప్పుల రాజు,ఏఐసిసి రోహిత్ చౌదరి, ఏఐసిసి సెక్రెటరీ సంపత్ కుమార్,మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్,మాజీ జెడ్పి చైర్మన్ బండారి భాస్కర్, మాజీ ఎంపి మందా జగన్నాథం,మాజీ ఎమ్మెల్యే వి.ఎం.అబ్రహాం, రాష్ట్ర నాయకులు గంజిపేట్ శంకర్,బండ్ల చంద్రశేఖర్ రెడ్డి,టిపిసిసి పవన్ మలధీ,సంధీష్,సంతోష్ రుద్ర,ఓబిసి అధ్యక్షుడు నల్లారెడ్డి,పట్టణ అధ్యక్షుడు ఇసాక్ హాజరైనారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పూర్తిగా కొందరి వ్యాపారవేత్తల లాభాల పెరుగుదల కోసం దేశాన్ని నడిపిస్తోందని,మరియు రైతులు,యువత,మహిళలు, దళిత,ఓబిసి,బహుజన,గిరిజన, మైనారిటీ చిన్న వ్యాపారవేత్తలు దేశంలోని పేదరిలందరికి అన్యాయం చేస్తుందన్నారు.కర్ణాటక మరియు తెలంగాణ ఎన్నికలలో చేసిన వాగ్దానాలన్నింటిని అమలు చేయడం ప్రారంభించిందని ప్రముఖులు సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తున్న 5 గ్యారంటీ పతకాలను ప్రజలలోకి తీసుకుని పోవాల్సిన భాద్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉందని, బూత్ లెవెల్ లో ప్రణాళిక బద్ధంగా ఏజెంట్లు క్షేత్ర స్థాయిలో పని చేస్తే నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి మల్లు రవి గారిని 3 లక్షల పైగా మెజారిటీతో గెలుచుకోవడం ఖాయమని, నేటి నుండి ఓటర్లకు ప్రభుత్వానికి వారధిగా పని చేయాలని బూత్ లెవెల్ ఏజెంట్లకు అతిథులు ప్రణాళికను దిశానిర్దేశం చేశారు..కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, జెడ్పిటిసిలు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్ లు,వివిధ స్థాయి తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, బూత్ లెవెల్ కన్వీనర్ల, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల జీతాలు ఎప్పుడో



**వడ్డేపల్లి ఉండవెల్లి మేజర్ న్యూస్ :** మండలంలో ఎంపీ ఓ పద్మకు గ్రామపంచాయతీ వర్కర్ల వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ వర్కర్స్ జిల్లా నాయకులు కంచుపాడు పరుశురాం మాట్లాడుతూ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టియు అనుబంధం కోరడం ఏమనగా రాష్ట్రవ్యాప్తంగా 120769 గ్రామపంచాయతీలలో వేలాది మంది మల్టీపర్పస్ కార్మికులుగా వివిధ రకాలుగా నిధులు నిర్వహిస్తూ గ్రామానికి సేవ చేస్తున్నారు. అలాంటి శ్రమజీవులకు ప్రతినెల జీతాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం పెట్టుకోవాలి కానీ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద గ్రామ పంచాయతీలలో 4 నెలల నుండి 7 నెలల వరకు చిన్న గ్రామపంచాయతీలో 7 నుంచి 10 నెలల వరకు జీతాలు రాని దుస్థితి రాష్ట్రంలో నెలకొంది కార్మికునికి వచ్చే జీతం 9500 కూడా నెల నెల రాకుంటే గ్రామపంచాయతీ కార్మికులు కుటుంబాలు ఎలా గడుస్తాయి వాళ్ళు ఏం తిని బతుకుతారు రాష్ట్ర ప్రభుత్వం గుర్తు చేసుకోవాలి గ్రామపంచాయతీ కార్మికులు జీతాలు రాకుంటే ఏమి తిని గ్రామంలో పనిచేయాలి మోరీలు ఎలా సాపు చేయాలి రోడ్లు ఎల ఓడ్చాలి పనులు ఎలా చేయాలి మొక్కలు ఎలా పెంచాలి గ్రామాల్లో చెత్త ట్రాక్టర్లను నడపడం ఎలా సాధ్యమవుతుంది. ప్రభుత్వ అధికారులు గ్రామపంచాయతీ వర్కర్ల గురించి ఆలోచించక పోవడం దారుణం అన్ని గ్రామపంచాయతీలలో కార్యదర్శులకు అప్పుడప్పుడు అధికారులను అడిగిన గ్రామపంచాయతీలో డబ్బులు లేవని కొత్తగా స్పెషల్ ఆఫీసర్లకు సంతకాలు కాలేదని రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వట్లేదని మరికొందరిలో అనేక రకాలుగా గ్రామపంచాయతీ కార్మికుల జీతాలను ఇవ్వకపోవడం సిగ్గుచేటు ప్రభుత్వ అధికారులాగే గ్రామ పంచాయతీ కార్మికులకు కూడా నెల నెల జీతాలు వెంటనే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పరశురాముడు,మహేష్ మద్దిలేటి,స్నుకన్న, సంద్యా రాణి, చిన్నమద్దిలేటి, సత్యనారాయణ. తదితరులు పాల్గొన్నారు

## నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా.మల్లురవిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాం

### - డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ మల్లు రవిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఆశీస్సులతో మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించబోతున్నాం డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు.నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా బూత్ స్థాయి నుండి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైతే పనిచేసే కాంగ్రెస్ పార్టీ అధికారం అందించారో ఇప్పుడు కూడా నాగర్కర్నూల్ పార్లమెంట్ స్థానం నుంచి పార్లమెంట్ సభ్యులుగా డాక్టర్ మల్లురవిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని ఏకైక లక్ష్యంతో ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వ%శీ% ప్రతిష్టాత్మకంగా చేపట్టి ఆరు గ్యారంటీల స్కీం లోని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రజలందరికీ కూడా కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా పనిచేసే విధంగా నాయకులు కార్యకర్తలు, అభిమానులు అందరు కూడా కృషి చేయాలని కోరారు.

## నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలి

### - మహబూబ్‌నగర్ టౌన్ ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక




**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** శనివారం మహబూబ్నగర్ సిఐటియు జిల్లా కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ మహబూబ్నగర్ టౌన్ మహాసభలను శనివారం నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2019 నుండి 23 వరకు దాదాపుగా 7200 కోట్ల రూపాయలు స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయని తక్షణమే అవి విడుదల చేయాలని అన్నారు. మెస్ కాస్మొటిక్ ఛార్జీలు కూడా విడుదల చేయాలని అన్నారు. విడుదల కనందు వలన చాలామంది వార్డెన్లు విద్యార్థులకు భోజనం పెట్టడానికి ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి విద్యారంగంలో ఉన్న సమస్యను పరిష్కారం కోసం కృషి చేయాలని వారు అన్నారు. మహబూబ్ నగర్ టౌన్ నూతన అధ్యక్షుడిగా సాయి, కార్యదర్శిగా నందు తోపాటు 15 మంది నీ కమిటీ సభ్యులు గా ఎన్నుకొన్నారు.

## ఎస్సై అభిషేక్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన రవీంద్ర యువజన సంఘం నాయకులు



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని రవీంద్ర యువజన సంఘం నాయకులు ఎస్సై అభిషేక్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీసు విధానం అమలు కావాలంటే యువత సహకారం అవసరమని అన్నారు. నేటి సమాజంలో యువత భావితరాలకు దిక్సూచిగా నిలవాలి అని సమసమాజ నిర్మాణంలో ముఖ్య పాత్ర పోషించాలని సూచించారు. కొందరు యువత చిన్న వయస్సు లోనే మద్యానికి బానిసై చెడు వ్యసనాలకు బానిస అయి విలువైన సమయాన్ని వృదా చేస్తూ తల్లిదండ్రుల కళలను నెరవేర్చలేకపోతున్నారని వారిని మార్చే ప్రయత్నం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర యువజన సంఘం నాయకులు రాజు దవలేశ్ మణి వర్మ రఘు ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షలు శనివారంతో ప్రశాంతంగా ముక్సాయి ఈనెల 18వ తేదీన ప్రారంభమైన పరీక్షలు శనివారం 30న జరిగిన సోషల్ పరీక్షతో పూర్తయ్యాయి విద్యాధికారుల ఆదేశాలతో మండలంలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసి 313 మంది విద్యార్థులు పరీక్షలు హాజరయ్యారు వారందరికీ పరీక్షలను విజయవంతంగా నిర్వహించారు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా మండల విద్యాశాఖ అధికారి మంజులాదేవి చర్యలు తీసుకున్నారు ఇద్దరు ఫ్లయింగ్ స్పాట్లు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు చివరి రోజు ఒకరు అయ్యారు చివరి రోజున విద్యార్థులు ఉత్సాహంతో పరీక్షకు హాజరయ్యారు పబ్లిక్ పరీక్షల నుంచి విద్యార్థులు ఉపశమనం కలగడంతో విద్యార్థులు రెట్టింపు ఉత్సాహంతో కేరింతల కొడుతూ పరీక్ష హాల్ నుంచి బయటకు వచ్చారు హాస్టల్లో ఉండి చదువుకుంటున్న విద్యార్థులు ఇంటి బాట పట్టారు తల్లిదండ్రుల వద్ద తమ సంతోషాన్ని వెల్లబుచ్చుకున్నారు

# ప్రతి పోలింగ్‌బూత్‌లో 370 ఓట్లు సాధించేలా కార్యకర్తలు పని చేయాలి

### - బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ప్రతి పోలింగ్ బూత్ లో 370 ఓట్లు సాధించేలా ప్రణాళికబద్ధంగా పనిచేయాలని, మన అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ రెండు లక్షల ఓట్ల మెజారిటీతో విజయం సాధించాలని అందులో వనపర్తి నియోజకవర్గం అగ్రభాగాన ఉండేలా కార్యకర్తలు కృషి చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ పిలుపునిచ్చారు. శనివారం బిజెపి జిల్లా కార్యాలయంలో చిమన గుంటపల్లి గ్రామానికి చెందిన యువకులకు జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ కండువా వేసి బిజెపి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మూడవసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ని చూడాలనే ఉద్దేశంతో చిమనగుంటపల్లి గ్రామానికి చెందిన యువకులు భారతీయ జనతా పార్టీలో చేరడం శుభదాయకమని ప్రతి కార్యకర్త కూడా రాబోవు 43 రోజులు నేనే పార్లమెంట్ అభ్యర్థిని అనే లక్ష్యంతో పనిచేయాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు బి కుమారస్వామి ,బాశెట్టి శ్రీను, పెద్దిరాజు, శ్రీనివాస్ గౌడ్, కదిరే మధు, బొడ్డుపల్లి వెంకటేష్, రవి నాయక్ ,అరవింద్, మాజీ మండల అధ్యక్షులు ఎద్దుల దేవేందర్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు వాకిటి సుదర్శన్ ,మండల ప్రధాన కార్యదర్శి పోతు శ్రీనివాసులు ,వెంకటేష్ నాయుడు, రాము, జైపాల్ రెడ్డి, నవీన్ సాగర్ ,కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో కే. వెంకటస్వామి, బక్కి స్వామి, బక్కి విజయ్ కుమార్, కందూరి శివ, అరకటం బాలు, ఆరకటం శివ, వాకిటి యాదగిరి, గువల్ల భాస్కర్, పెద్ద బూది గోపాల్, పోతురాజు, శేఖర్ లు ఉన్నారు.

# సాంఘిక దురాచారాలను రూపుమాపాలి : బిఎంఆర్ఐ కిరణ్ కుమార్



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** సమాజంలో నెలకొని ఉన్న సాంఘిక దురాచారాలను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ తమ శాయ శక్తుల కృషి చేయాలని మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ కోరారు. శనివారం మండల పరిధిలోని దొడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమానికి ఆయన తన సహ రెవిన్యూ ఇన్స్పెక్టర్ గాయత్రితో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ భారతదేశం నా మాతృభూమి భారతీయులందరూ నా సహోదరులు అన్న ప్రతిజ్ఞను మార్గదర్శకంగా తీసుకొని ప్రతి ఒక్కరు సమాజంలో కుల,మత సామరస్యంతో జీవించాలని సూచించారు. స్వేచ్ఛ,సమానత్వం,సోదర తత్వం అన్న సూక్తిని స్పూర్తిదాయకంగా ప్రతి ఒక్కరూ తీసుకొని అంటరానితనం,కుల వివక్ష, ద్వేషం,దౌర్జన్యం అన్న భావనలు మనసు నుండి పూర్తిగా తొలగించుకోవాలని తెలిపారు. కలసి ఉంటే గెలుస్తామన్న అనుభవాన్ని తూచా తప్పకుండా పాటిస్తూ సమతా,మమతలకు నెలవైన తెలంగాణ తల్లి సాక్షిగా మానవత్వాన్ని మనసు నిండా నింపుకొని ప్రేమతో అందరితో కలిసి మెలిసి జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ఉద్యమాలకు రాములు మృతి తీరని లోటు..!

### - టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** యుటిఎఫ్ సీనియర్ నాయకులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు యం.రాములు మృతి ఉపాధ్యాయ ఉద్యమంతో పాటు సామాజిక ఉద్యమాలకు తీరని లోటని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య అన్నారు. శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందిన రాములు మృతదేహానికి ఆయనతోపాటు టి ఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ రవి ప్రసాద్ గౌడ్, డి.కృష్ణయ్య,నాగేంద్రం పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు. ఆయన మృతి ప్రజా ఉద్యమాలకు, ప్రగతి శీలశక్తులకు తీరని లోటన్నారు. విద్యార్థి దశ నుంచి విప్లవ భావాలతో, సమర్థమైన ఉపాధ్యాయ వృత్తిలో ప్రసంశనీయమైన పాత్ర వహించారని,రిటైర్డ్ అయిన ప్రజా ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్నారని అన్నారు. ఆయన సేవలను కొనియాడుతు ఆయన నమ్మిన సిద్ధాంతాన్ని ఆచరణలో అమలు చేసినప్పుడే నిజమైన నివాళి అని అన్నారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు బి.వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్,తిమ్మప్ప, లక్ష్మణ్ గౌడ్,హనుమంతు, రామన్ గౌడ్ ,బి నరేందర్, అరుణ, బి శ్రీనివాసులు,మురళి,భగవంతు, బక్కన్న తో పాటు డిటిఎఫ్ నాయకులు ఏసోఫ్,బి. శ్రీనివాసులు,స్వామి ప్రముఖ కవి జనజ్వాల, ఎంఈఓ లు శ్రీనివాస్ గౌడ్,లక్ష్మణ్ నాయక్ తదితరులు నివాళులర్పించారు.

# విద్యావ్యవస్థలో మార్పు కోసమే ఉన్నతి ప్రోగ్రాం

### - ఏ.యం. ఓ దుంకుడు శ్రీనివాస్



**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** విద్యావ్యవస్థలో మార్పుకోసమే ఉన్నతి లక్ష్య, ఎఫ్. ఎల్. ఎన్ వంటి కార్యక్రమాలు అమలవుతున్నాయని ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేసి జిల్లాకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు తేవాలని జిల్లా విద్యాశాఖ మానిటరింగ్ అధికారి దుంకుడు శ్రీనివాస్ అన్నారు. శనివారం ధర్మాపూర్ జిల్లా పరిషత్ గన్నత పాఠశాలలో జరుగుతున్న తెలుగు పాఠశాల సముదాయ సమావేశంలో ఏయంఓ మాట్లాడారు. ఉన్నతి అమలులో కొన్ని ఇబ్బందులు ఎదురౌతున్నట్లు ఉపాధ్యాయులు విద్యాశాఖ దృష్టికి తెస్తున్నారని వీటన్నింటిని రాష్ట్రస్థాయి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరిస్తామని ఆయన అన్నారు. ఉపాధ్యాయులపై స్నేహ పూర్వక పర్యవేక్షణ తప్పా ఎలాంటి ఉద్దేశపూర్వక చర్యలు ఉండవన్నారు. పర్యవేక్షణాధికారులు ఉపాధ్యాయులకు సూచనలు ఇస్తూ ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా సమిష్టి కృషి జరుగుతుందని ఏయంఓ అన్నారు. విద్యార్థుల నమోదు కోసం ప్రభుత్వం ప్రత్యేక యాప్ ను రూపొందించి అమలు చేస్తున్నదని ఏయంఓ అన్నారు. విద్యార్థుల హాజరు నమోదుతో పాటు భోధనభ్యసన ఫలితాలను కూడా ఇందులో నమోదు చేయవలసి ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు సానుకూల దృక్పదంలో పని చేస్తూ జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు. పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక ప్రణాళికలో ముందుకు వెళ్తున్నామని త్వరలోనే విద్యార్థులకు ఉపయోగారమైన స్టడీ మెటీరియల్ ను అందిస్తామని ఆయన అన్నారు. చిన్నచింతకుంట సముదాయాన్ని ధర్మాపూర్ కు మార్చినందుకు తెలుగు భాషోపాధ్యాయులు ఏ.యం. ఓ దుంకుడు శ్రీనివాస్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ధర్మాపూర్ ఉన్నత పాఠశాల జి.హెచ్ యం కృష్ణయ్య తెలుగు రిసోర్స్ పర్సన్లు పల్లెర్ల రాంమోహన్ రావు, కట్టా గిరిజా రమణ గుముడాల చక్రవర్తి గౌడ్ కమలేకర్ శ్యామ్ ప్రసాద్ రావు బలరాంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలనదినోత్సవం



**మాగనూరు మేజర్‌న్యూస్:** మండలంలోని గుర్రావులింగంపల్లి ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా విధులను నిర్వర్తించి చక్కని ప్రతిభను కనబరిచారు. విద్యార్థులలో దాగివున్న అంతర్గత సామర్థ్యాలు ఇలాంటి కార్యక్రమాల పరిశీలించవచ్చు. కలెక్టర్ గాఅశ్విని, డీఈఓగా రేవతి,యంఈఓగా తరుణ్, హేచ్ఎమ్‌గా మీనాక్షి, యస్ యం సీఛైర్మన్‌గా సుష్మిత, ఉపాధ్యాయులుగా హారిక, అనిల్, నవితలు, గన్‌మెన్‌గా లిశంకర్అటెండర్‌గా మల్లిఖార్జున్ వ్యవహారించారు. అనంతం సాంస్కృతిక కార్యక్రమాలు, కేక్ కటింగ్తోవ తరగతివిద్యార్థులకు వీడ్కోలు పలికాం. ఈ కార్యక్రమంలోమాజీ ఛైర్మన్ కిష్టయ్యగౌడ్, రఘు, నరేష్, నర్సిములు, వీవీ శివాజీపాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బాల్‌రాం పాల్గొన్నారు .

## ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి: ఎస్సై శేఖర్ గౌడ్



**నారాయణ పేట మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కవాతు నిర్వహించడం జరుగుతుందని ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎస్సై శేఖర్ గౌడ్ తెలిపారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఈ రోజు సాయంత్రం కోస్గి పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైన హనుమాన్ పల్లి, మీర్జాపూర్ గ్రామాలలో పోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు (%×ుదీూ%) కవాతు నిర్వహించడం జరిగింది అని ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా కోస్గి ఎస్సై శేఖర్ గౌడ్ మాట్లాడుతూ రానున్న లోక్ సభ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు, ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రజలంతా నచ్చిన వ్యక్తికి ఓటు వేసేలా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగే విధంగా చూస్తామని ఎస్సై తెలిపారు. ప్రజలకు ఎన్నికల పట్ల ఆభద్రత భవం లేకుండా భరోసా కల్పిస్తామని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుద పోలీస్ బలగాలు, పోలీసులు, తది తరులు పాల్గొన్నారు.

## మగనూర్ ఎంపీడీవో పదవీ విరమణ




**మాగనూరు మేజర్‌న్యూస్:** మండల కార్యాలయంలో ఎంపీడీవో విధులు నిర్వహిస్తున్న శశికళ పదవీ విరమణ మండల కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఎంపీడీవో సిబ్బంది ఎంపీపీ శ్యామలమ్మ వైస్ ఎంపీపీ తిప్పయ్య తదితరులుపాల్గొన్నారు . ఎంపీడీవో శశికళకు శాలువా పూలమాల తో సత్కరించి ఘనంగా వీడ్కోలుపలికారు .మాగనూరు మండలానికి ఎంపీడీవో గా తక్కువ రోజుల్లో పనిచేసిన ఎంపీడీవో శశికళ పదవి విరమణ అవుతున్న సందర్భముగా. ఆమె చేసిన అభివృద్ధి పనులు నిర్వహించిన బాధ్యతలు గురించి ఎంపీ ఓ జైపాల్ రెడ్డి జూనియర్ అసిస్టెంట్ రామకృష్ణ మాట్లాడుతూ చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి వెంకటయ్య. ఎంపీపీ శ్యామలమ్మ, తహసిల్దార్ సతీష్ కుమార్, వివిధ శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి : అదనపు కలెక్టర్



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగం 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించడం జరిగిందని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. వనపర్తి జిల్లాలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ మహిళ డిగ్రీ గురుకుల కళాశాలలో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా యువతులకు స్వీప్ యాక్టివిటీస్ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ యొక్క కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ హాజరై మాట్లాడుతూ ప్రతి కుటుంబము ,ప్రతి గ్రామము ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి తెలుసుకొని సరైన నాయకున్ని ఎంచుకునే బాధ్యత ప్రతి ఒక్కరు పైన ఉందన్న విషయాన్ని అందరికి తెలియజేయాలన్నారు. గ్రామాలలో ఓటింగ్ శాతం కొంత మెరుగుగా ఉన్నప్పటికీ పట్టణ ప్రాంతాల్లో ఇంకా మెరుగుపడవలసిన అవసరం ఎంతైనా ఉందని దానికి తోడు నేటి యువత కొత్తగా ఓటు వేస్తున్న వారు ఈవీఎంలలో జాగ్రత్తగా ఓటు వేయాలని, అదేవిధంగా సరైన నాయకున్ని ఎన్నుకోవడానికి మనం తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకున్నప్పుడు మాత్రమే మనం ఏదైతే కోరుకుంటున్నామో అలాంటి సమాజం ఏర్పడడానికి అవకాశం ఉంటుందన్నారు. విద్యావంతులైన వాళ్ళు ఇంకా ఎవరైనా ఓటు నమోదు చేసుకోకపోతే బిఎల్ఓ ల ద్వారా ఓటు నమోదు చేసుకొని తమ ఓటు హక్కును కూడా చెక్ చేసుకుని దానితోపాటు ఎవరైనా ఓట్లు సందర్భంగా ప్రలోభలకు గురి చేస్తున్నట్లు మీ దృష్టికి వస్తే సి విజిల్, టోల్ ఫ్రీ నెంబర్ 1950 కి గ్రీవెన్స్ ద్వారా కూడా ఫిర్యాదు చేయాలని, భారత ఎన్నికల వ్యవస్థలో ఓటు అనేది ఒక ప్రధానమైన అంశం కాబట్టి దీనిపైన అందరు అవగాహన కలిగి ఉండి నవ సమాజ నిర్మాణం ఏర్పడాలంటే తప్పనిసరిగా మే 13 వ తారీకు ఓటు ప్రక్రియలో భాగస్వాములు కావాలని తెలిపారు. సాంస్కృతిక కళాబృందం వారిచే ఓటు హక్కు ప్రాముఖ్యతపై పాటలు పాడి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో సీఎం రామ మహేశ్వర్ రెడ్డి , డిసిపిఓ ఎం రాంబాబు , డిహెచ్ డబ్ల్యు కోఆర్డినేటర్ భాస్కర్ , కళాశాల ప్రిన్సిపాల్ అరుణ , విద్యార్థులు, సాంస్కృతిక కళాబృందం వారు పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పెళ్లి రోజును పురస్కరించుకుని అన్నదానం

### - అన్నదానం నిర్వహిస్తూ పలువురి మన్ననలు పొందుతున్న బంగారి వెంకటేష్





**రాజాపూర్, మేజర్‌న్యూస్:** పలువురి జన్మదిన వేడుకలు, పెళ్లిరోజు వేడుకల శుభ సందర్భంగా జడ్చర్ల పట్టణ శివారులోని శ్రీ సత్యేశ్వర అనాథ మానసిక దివ్యాంగుల సేవా ఆశ్రమంలో అన్నదానం నిర్వహిస్తూ తన సేవా గుణాన్ని చాటుకుంటున్నారు రాజాపూర్ బీఆర్ఎస్ యువత విభాగం మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్. శనివారం జడ్చర్ల మాజీ శాసనసభ్యులు, మాజీ మంత్రి వర్యులు డాక్టర్ చర్లకోల్ల లక్ష్మారెడ్డి- శ్వేతారెడ్డిల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆశ్రమంలో అన్నదానం నిర్వహించి మరో మారు తన సేవా గుణాన్ని చాటుకున్నారు. ఆశ్రమంలో ఉన్న అనాథ మానసిక దివ్యాంగులకు, వృద్ధులకు అన్నదానం నిర్వహించేందుకు కృషి చేస్తున్న బంగారి వెంకటేష్ ను ఆశ్రమ నిర్వాహకులు అభినందిస్తున్నారు. తను సేవా గుణాన్ని చాటుకుంటూ ఎన్నోసార్లు ఆశ్రమంలో ఉన్న దివ్యాంగులు, వృద్ధులను గుర్తించి అన్నదానం నిర్వహిస్తున్న బంగారి వెంకటేష్ ను ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. శనివారం మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా అన్నదానంలో పాల్గొన్న వారిలో... ముడా డైరెక్టర్ లు శ్రీకాంత్, ఇంతియాజ్, బీఆర్ఎస్ జడ్చర్ల యువత విభాగం అధ్యక్షులు వల్లూరి వీరేష్, పార్టీ రాజాపూర్ మండల ఉపాధ్యక్షులు రాచమళ్ళ యాదగిరి, పార్టీ యువ నాయకులు శివ ముదిరాజ్, బాలు ముదిరాజ్, విజయ్ కుమార్ మల్లేష్, పురుషోత్తం, రాజేష్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# తాగు నీటి సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### - మిషన్ భగీరథ నీరు వృధా కాకుండా అవగాహన కల్పించాలి

### - అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్




**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్:** గ్రామాల్లో, మున్సిపాలిటీలలో తాగు నీటి సమస్య రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. వేసవి కాలంలో తాగు నీటి సమస్యలు రాకుండా చూసేందుకు గ్రామాల్లో ఉన్న సమస్యల పై శనివారం మధ్యాహ్నం ఎన్.ఐ.సి. హాల్ నుండి మండల అభివృద్ధి అధికారులు, మిషన్ భగీరథ ఎ.ఈలు, పంచాయతీ సెక్రటరీల తో వెబ్ ఎక్స్ సమావేశం నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చేతి పంపులు మరమ్మతులు చేయించాలని, బోర్లు సైతం పంప్ సెట్లు ఏమైనా మరమ్మతులు చేయించాల్సి ఉంటే వెంటనే చేయించాలని సూచించారు. మిషన్ భగీరథ నీరు వృధా కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పబ్లిక్ నల్లాలు ఎక్కడైనా లేకుంటే వెంటనే బిగించాలని, ఇళ్లలో నల్లాలు లేకుండా ఉంటే చర్యలు తీసుకోవాలని పంచాయతీ సెక్రెటరీలను ఆదేశించారు. ప్రతి ఇంటికి సమానంగా నీరు అందేవిధంగా చూడాలని మిషన్ భగీరథ నీటి సమస్య ఉంటే చేతి పంపులు బోర్ల ద్వారా తాగునీరు అందించే విధంగా చూడాలని అదేశించారు. తాగు నీటి సమస్యలు ఉంటే యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిషన్ భగీరథ ఈ. ఈ మేఘా రెడ్డి, జడ్పి అడిషనల్ సి. ఈ. ఒ రామ మహేశ్వర రావు, ఎడిషన్ డి.ఆర్.డి. ఓ నాగేంద్ర, డి. ఎల్.పి. ఒ. ఒ రఘునాథ్ రెడ్డి, వెబ్ ఎక్స్ ద్వారా ఎంపీడీవో లు, పంచాయతీ సెక్రటరీ లు, మిషన్ భగీరథ ఏ. ఈ లు తదితరులు పాల్గొన్నారు.

# 8 మంది కౌన్సిలర్లు కాంగ్రెస్‌లోకి జంప్..!

- టిఆర్ఎస్ కౌన్సిలర్లు పార్టీకి రాజీనామాలతో లేఖలు
- మాజీ మంత్రి మమ్మల్ని పూర్తిగా విస్మరించారని ఆరోపణ
- అవిశ్వాసం తెరపైకి తీసుకురావడానికి మా పాత్ర కీలకం





**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్ :** వనపర్తి మున్సిపాలిటీలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన 8 మంది కౌన్సిలర్లు బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని కౌన్సిలర్ పుట్టపాకల మహేష్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక కౌన్సిలర్లతో కలిసి పుట్టపాకల మహేష్, పాకనాటి కృష్ణలు మాట్లాడుతూ మాజీ మంత్రి మమ్మల్ని పూర్తిగా విస్మరించారని వారు ఆరోపించారు. గత ఐదేళ్లలో వనపర్తి మున్సిపాలిటీలోని కౌన్సిలర్లంతా ఉత్సవ విగ్రహంల ఉన్నామని, ఏ ఒక్క అభివృద్ధి పని చేయలేదని వారు మండిపడ్డారు. మాజీ మంత్రి ఓ ఎస్ డి పూర్ణచంద్రారెడ్డి, చైర్మన్, వైస్ చైర్మన్ కేంద్రంగానే వనపర్తి మున్సిపాలిటీ వ్యవస్థ ముందుకు కొనసాగిందని, మున్సిపల్ కార్యాలయానికి వెళ్తే అక్కడ ఏ ఒక్క అధికారి కూడా కౌన్సిలర్లకు స్పందించేవారు కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల చేత ఎన్నుకోబడిన కౌన్సిలర్లను కాదని ఓఎస్డి పెత్తనం చెలాయించడం ఏంటని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలలోని వార్డులలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని వారు తెలిపారు. వార్డుల్లోని సమస్యలను మాజీ మంత్రి దృష్టికి తీసుకెళ్తే అంతా నేనే చూసుకుంటానని చెప్పి వార్డుల సమస్యలను గాలికి వదిలేసారని వారు విమర్శించారు. వనపర్తి మున్సిపాలిటీలో ఎంత అభివృద్ధి జరిగిందో అంతా అవినీతి కూడా జరిగిందని త్వరలోనే ఆధారాలతో సహా బయట పెడతామని వారు అన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు పాకనాటి కృష్ణయ్య, నందిమల్ల భువనేశ్వరి, నక్క రాములు, జంపన్న యాదవ్, భాషా నాయక్, శాంతమ్మ, చంద్రకళ కృష్ణయ్య,నాయకులు నందిమల్ల శ్యామ్, శరవంద తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలి

### - తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పర్యటనలు జరిపి,గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ డిమాండ్ చేశారు,శనివారం రోజు అన్నాసాగర్ నల్ల చెరువు లో జరుగుతున్న ఒంద్రుమట్టి పని చేస్తున్న నర్సాపూర్,అన్నాసాగర్ కూలీలతో మాట్లాడుతూ అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి కూలీలకు అందే సౌకర్యాల గురించి వారికి అందుతున్న కూలీ డబ్బులు వారికి ప్రభుత్వం నిర్ణయించిన కూలీ అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీలో పని చేస్తున్న కూలీలకు 10లక్షల రూ ఇన్సురెన్స్ చేయాలని డిమాండ్ చేశారు.కూలీలకు పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు, కూలీ డబ్బులు వెంటనే చెల్లించకపోతే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని అన్నారు. కార్యక్రమంలోతెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘము మండల కార్యదర్శి శివకుమార్, రైతుసంఘం మండలకార్యదర్శి నర్షిములు, ఎఫ్ఏ యూనియన్ జిల్లా నాయకుకు భీమ్షప్ప, మొగులప్ప, ఉపాధికూలీలు రాజు, నరేష్, వెంకటప్ప, అషమ్మ, పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు కవాతు : యస్.ఐ భాగ్యలక్ష్మిరెడ్డి



**మక్తల్, మేజర్ న్యూస్:** జిల్లా యస్.పి యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కవాతు నిర్వహించడం జరుగుతుందని యస్.ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యత్మక గ్రామాలైన పంచాదేవ్ పాడు, చిట్యాల గ్రామాలలో పోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు ఐ.టి.బి.పి కవాతు నిర్వహించడం జరిగింది అని యస్.ఐ తెలిపారు. ఈ సందర్భంగా యస్.ఐ భాగ్యలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు, ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రజలంతా నచ్చిన వ్యక్తికి ఓటు వేసేలా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగే విధంగా చూస్తామని యస్.ఐ తెలిపారు. ప్రజలకు ఎన్నికల పట్ల అభద్రత భవం లేకుండా భరోసా కల్పిస్తామని యస్.ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుద పోలీస్ బలగాలు, పోలీసులు, తది తరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ కాంగ్రెస్ రాజాపూర్ మండల్ వర్కింగ్ చైర్మన్‌గా : విస్లావత్ గోపాల్ నాయక్



**రాజాపూర్, మేజర్‌న్యూస్:** ఆదివాసీ కాంగ్రెస్ రాజాపూర్ మండల్ వర్కింగ్ చైర్మన్ గా రాజాపూర్ మండలం సింగమ్మగూడ గ్రామపంచాయతీ విస్లావత్ తండాకు చెందిన విస్లావత్ గడ్డం గోపాల్ నాయక్ ను నియమించినట్లు డిసిసి ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ విస్లావత్ లింగం నాయక్ పేర్కొన్నారు. ఆదివాసీ కాంగ్రెస్ రాజాపూర్ మండల్ వర్కింగ్ చైర్మన్ గా తనను నియమించడం పట్ల జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి కి, డిసిసి ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ విస్లావత్ లింగం నాయక్ కు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు ఈ సందర్భంగా విస్లావత్ గోపాల్ నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# జాతీయస్థాయి బయో పెస్ట్

- కార్యాశాలలో మార్చి 30 అంతర్జాతీయ శుద్ధ వ్యర్థాల దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ




**మహబూబ్‌నగర్ విద్యా విభాగం మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలోలైఫ్‌సైన్సెస్ డిపార్ట్మెంట్ఆధ్వర్యంలో శనివారం జాతీయస్థాయి బయో ఎస్ట్ కార్యాశాలలో మార్చి 30 అంతర్జాతీయ శుద్ధ వ్యర్థాల దినోత్సవ ర్యాలీని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ ఎం విజయకుమార్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా వ్యర్థపదార్థాల నిర్వహణను పెంపొందించడం యొక్క ప్రాముఖ్యత మరియు స్థానిక ,జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో స్థిరమైన వినియోగం మరియు ఉత్పత్తి విధానాలను ప్రోత్సహించా ల్సిన అవసరం రెండింటిని హైలెట్ చేయడం ఈరోజు యొక్క ఆలోచన. ప్రతి సంవత్సరం మానవ ఉత్పాదకత వలన 2.3 బిలియన్ టన్నుల పురపాలక ఘన వ్యర్థాలను ఉత్పత్తి చేస్తుంది. దాదాపు 2.7 బిలియన్ల మందికి వ్యర్థాలను సేకరించే అవకాశం లేదు వీరిలో రెండు బిలియన్లు గ్రామీణ ప్రాంతంలో నివసిస్తున్నారు వ్యర్థ కాలుష్యం మానవ శ్రేయస్సు, ఆర్థిక శ్రేయస్సు మరియు వాతావరణ మార్పు ప్రకృతి మరియు జీవవైవిధ్య నష్టం మరియు కాలుష్యం యొక్క నష్టం మూడు గ్రహాల సంక్షోభాన్ని గణనీయంగా బెదిరిస్తుంది తక్షణ చర్య లేకుండా వార్షిక పురపాలక ఘన వ్యర్థాల ఉత్పత్తి 2050 నాటికి 3.8 బిలియన్ల టన్నులకు చేరుకుంటుంది. జీరో వేస్ట్ కార్యక్రమాలు ధ్వని వ్యర్థపదార్థాల నిర్వహణను ప్రోత్సహిస్తాయి మరియు వ్యర్థాల ఉత్పత్తిని తగ్గించవచ్చు మరియు నిరోధించవచ్చు వ్యర్థ కాలుష్యాల నివారణ కోసం వనరుల పునరుద్ధరణను మెరుగుపరుస్తూ మరియు వ్యర్థాల ఉత్పత్తిని గణనీయంగా తగ్గించేటప్పుడు మనమంతా వ్యర్తపదార్థాలు నిర్వహణను తప్పనిసరిగా పెంచాలి నివారణ, తగ్గింపు ,పునర్వినియోగం ఈ ప్రయత్నానికి కీలకం అంటూ మాట్లాడారు. వారం రోజులపాటు నిర్వహిస్తున్న బయోఫెస్ట్ నిర్వహణలో భాగంగా జాతీయస్థాయి బయోఫెస్ట్ కార్యాశాల కన్వీనర్ అమీనా ముంతాజ్ జహాన్ మాట్లాడుతూ ఎక్కడైనా అడవుల వెంటే నదులు ప్రయాణిస్తాయి వీటిమీద భారీ ఎత్తున సాగునీటి ప్రాజెక్టులు కడుతుండడంతో వేలాది ఎకరాల అటవీ భూమి ముంపునకు గురవుతోంది దీనివల్ల అటవీ ప్రాంతంలో అపారమైన జీవరాశి నష్టపోతుంది మన రాష్ట్రంలో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతుంది భారీ ప్రాజెక్టులు అభివృద్ధి పేరుతో రోడ్లు, విద్యుత్ లైన్ల వంటి వేస్తుండటంతో అటవీ ప్రాంతం తీవ్రంగా మన రాష్ట్రంలో 33% ఉండాల్సిన అడవులు ఇప్పుడు 22 శాతానికి తగ్గిపోయాయి. ఇందులో ఉన్న దట్టమైన అడవి కూడా దీనివల్ల రాష్ట్రంలో జీవ వైవిధ్యం బాగా తగ్గిపోతుంది అనేక జాతులు అంతరించిపోతున్నాయి ఒకప్పుడు రాష్ట్రంలో అధికంగా కనబడిన చీత 1952 ప్రాంతంలో చిట్టచివరి సారిగా కనిపించింది తర్వాత దాని జాడ లేదు రాష్ట్రంలో అత్యధికంగా కనిపించిన పింక్ ఎడెడ్ డక్ ఇప్పుడు మచ్చు కూడా లేదు పులులు, కాకులు పిచ్చుకలు, పాలపిట్టలు ఇలా ఎన్నో జీవుల సంఖ్య తగ్గిపోతుంది పంటలపరంగా హైబ్రిడ్ పంటలు పెరగడంతో ఎరువులు, పురుగు మందుల విష వలయంలో చిక్కుకుంటున్నాం ఇప్పటికైనా మేల్కొని ప్రస్తుతం దట్టమైన అడవి నైనా రక్షించుకోవాలి ఒక్క చెట్టు కూడా కొట్టకుండా రక్షణ చర్యలు తీసుకోవాలి నీరు కలుషితం కాకుండా చూడాలి కాలుష్య నియంత్రణపై దృష్టి పెట్టాలి అప్పుడే జీవవైవిధ్యం కనీసంగా నైనా నిలబెట్టుకోగలుగుతాం. మన పిల్లలకు మంచి చదువు, డబ్బు ఇస్తే సరిపోదు దాని కన్నా స్వచ్ఛమైన ప్రకృతి వాతావరణం అందించడం చాలా ముఖ్యం ప్రతి వ్యక్తి తమ జీవిత కాలంలో వీలైనన్ని మొక్కలను నాటి సంరక్షించాలి అంటూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లైఫ్ సైన్సెస్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీకి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ మహేష్ నాయుడు

- రక్తదానం మహాదానం యువ శక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** మక్తల్ గ్రామానికి చెందిన లక్ష్మి పాలమూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అనారోగ్యంతోఅడ్మిట్ అవ్వగా ఆమెకు బి పాజిటివ్ బ్లడ్ అవసరమని డాక్టర్స్ నిర్ధారించడంతో ఉమ్మడి పాలమూరు జిల్లాలో బి పోసితువే బ్లడ్ ఎక్కడ దొరకకపోవడంతో కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు ను ఆశ్రయించడంతో ప్రభుత్వ హాస్పిటల్ లో డ్యూటీ చేస్తున్న కానిస్టేబుల్ మహేష్ నాయుడుతో శనివారం రక్తదానం చేయించారు. బాధ్యతతో విధులు నిర్వహిస్తూ ఒక నిండు ప్రాణాన్ని కాపాడడంలో తను చేసిన కృషికి యువశక్తి ఫౌండేషన్ మరియు కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, కానిస్టేబుల్ నరేష్, ల్యాబ్ టెక్నీషియన్ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు



**మానవపాడు మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లాలో పదో తరగతి పరీక్షలు శనివారంతో ప్రశాంతంగా ముగిశాయి. ఈ నెల 18వ తేదీన ప్రారంభమైన పరీక్షలు శనివారం జరిగిన సోషల్ పరీక్షతో పూర్తయ్యాయి. పరీక్షలు రాసే విద్యార్థులకు ముగిసినట్లేనని అధికారులు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో జిల్లాలో అధికారులు పరీక్షలను విజయవంతంగా నిర్వహించారు. జిల్లాలో ఎక్కడ కుడా సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించి విద్యార్థులతో పరీక్షలు సాఫీగా రాయించారు. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో మానవపాడు ఉండవెల్లి అలంపూర్ రాజోలి అయిజ, వడ్డేపల్లి ఇటిక్యాల మండలాల్లో 10 పరీక్షలు కేంద్రాలలో ప్రశాంతంగా ముగిశాయి. విద్యార్థులు ఆనందంగా పరీక్షలు రాశామంటూ సంతోషం వ్యక్తం చేసి తమ తమ ఇళ్లకు వెనుతిగిగారు. స్నేహితులకు వీడ్కోలు చెప్పుకుంటూ పదో తరగతి జ్ఞాపకాలను మెమరీ వేసుకుంటూ ఒకరినొకరు బై చెప్పుకుంటూ తమ ఇళ్లకు వెళ్లారు.

## నిఖిత తండ్రి బుచ్చిరాములును పరామర్శించిన కాంగ్రెస్ రాష్ట్ర నేత మోపతయ్య



**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గంలోని పదర మండలం వంకేశ్వరం గ్రామానికి చెందిన నాగిళ్ళ నిఖిత తండ్రి బుచ్చిరాములు గత రెండు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలిసిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మోపతయ్య ఈ రోజు నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి బుచ్చిరాములు కుటుంబ సభ్యులతో మాట్లాడి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ గారి ద్వారా వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.నాగిళ్ళ నిఖిత గత సంవత్సరం మన్ననూరు గురుకుల పాఠశాలలో అనుమానస్పదంగా మృతి చెందింది. అప్పటినుండిబుచిరములుగారి ఆరోగ్య%శీ% బాగా ఉండటం లేదు అతనిని పలకరించడానికి ఎమ్మార్పియిస్ జిల్లా అధ్యక్షులు సౌట కాశీ%శీ%, నాయకులు ప్రవీణ్, నరేష్, దేవా, నితిన్ పాల్గొన్నారు.

## జొన్నలబస్తాతో శ్రీశైలంకు పాదయాత్ర



**గద్వాల మేజర్‌న్యూస్:** మండుటెండల్లో కాలినడకే కష్టం అనుకుంటున్న తరుణం లో ఓ యువ రైతు తాను రెక్కలు ముక్కలు చేసి పండించిన పంటలోని ఓ మూటను శ్రీశైలం మల్లన్నకు సమర్పించాలని తలచి,ఆ మూటను మోసుకుంటూ శ్రీశైలం బాటపట్టాడు. వివరాల్లో కెళ్తే కర్ణాటకలో బీజాపూర్ జిల్లా సిందగీ ప్రాంతానికి చెందిన యువ రైతు 50 కేజీల జొన్నల బస్తాను మెడపై వేసుకొని శ్రీశైలానికి పాదయాత్ర ప్రారంబించాడు. పాదయాత్ర చేసు చేసుకుంటూ దాదాపు 200 కిలోమీటర్లు నడిచి శనివారం గట్టు మండలం బల్గెర గ్రామం చేరుకున్నాడు మధ్యాహ్నం చెట్టు కింద కాసేపు సేదతిరి మరో రెండు వందల కిలోమీటర్ల ప్రయాణాన్ని జొన్న బస్తాతో ప్రారంభించి, తన భక్తి భావాన్ని చాటుకున్నాడు. కర్ణాటక యువ రైతు భక్తిని చూసి తోటి పాదయాత్రికలతో పాటుగా స్థానుకులు సైతం మెచ్చుకుంటున్నారు.

## ముగిసిన పది పరీక్షలు

**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** మార్చి 18న ప్రారంభమైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు శనివారం సాంఘిక పేపర్తో ప్రశాంతంగా ముగిశాయి. పరీక్షలు ముగియడంతో పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులు ఆనందోత్సవాలు వ్యక్తం చేస్తూ సందడి చేశారు. పరీక్షలు ముగియడంతో వడ్డేపల్లి మండలం లో నాలుగు సెంటర్ల వద్ద తల్లిదండ్రులు పిల్లలను తమ గ్రామాలకు తీసుకెళ్లడానికి వచ్చారు. పిల్లలు తమ సామాగ్రి సర్దుకుని స్వగ్రామాలకు పయనమయ్యారు.

## మంత్రి జూపల్లికే ఘనస్వాగతం పలికిన జడ్పీచైర్ పర్సన్ సరిత తిరుపతయ్య, మున్సిపల్ ఛైర్మన్ బి.యస్.కేశవ్, మున్సిపల్ కౌన్సిలర్లు





**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల జిల్లా కేంద్రంలో కే .యస్ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ స్థాయి కన్వీనర్ల శిక్షణ శిబిరం కార్యక్రమం జడ్పీ చైర్ పర్సన్ గద్వాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సరితమ్మ అధర్వంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు , పార్లమెంట్ అభ్యర్థి మల్లురవి సి డబ్ల్యూ సి మెంబెర్ కొప్పుల రాజు,మాజీ పార్లమెంట్ సభ్యులు మంద జగన్నాథం, ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్ కీ జడ్పీ చైర్ పర్సన్ గద్వాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ సరిత తిరుపతయ్య, మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్, మున్సిపల్ కౌన్సిలర్లు వారికీ శాలువా కప్పి పుష్పగుచ్చంతో ఘనంగా సత్కరించి ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, యూత్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీ వర్కర్ల పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలి

### - గద్వాల ఎంపీడీవోకు వినతిపత్రం అందజేసిన గ్రామపంచాయతీ వర్కర్లు



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (%×ఖీఖ%) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 120769 గ్రామపంచాయతీలలో వేలాది మంది మల్టీపర్పస్ కార్మికులుగా వివిధ రకాలుగా విధులు నిర్వహిస్తూ గ్రామాలలో సేవలు చేస్తున్నారు, అలాంటి శ్రమజీవులకు ప్రతినెల జీతాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ను డిమాండ్ చేశారు, కానీ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పెద్ద గ్రామ పంచాయతీలలో 4 నెలల నుండి 7 నెలల వరకు చిన్న గ్రామపంచాయతీలో 7 నుంచి 10 నెలల వరకు జీతాలు రాని దుస్థితి రాష్ట్రంలో నెలకొందని గుర్తుచేశారు, కార్మికునికి వచ్చే 9500ల జీతం కూడా నెల నెల రాకుంటే గ్రామపంచాయతీ కార్మికులు కుటుంబాలు ఎలా గడుస్తాయి, వాళ్ళు ఎలా జీవనం కొనసాగిస్తారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు, గ్రామపంచాయతీలలో ఉన్న కార్యదర్శులను, అధికారులను జీతాలు అడిగితే గ్రామపంచాయతీలో డబ్బులు లేవని, కొత్తగా వచ్చిన స్పెషల్ ఆఫీసర్ల సంతకాలు కాలేదని, రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వట్లేదని, రకరకాల కారణాలతో జీతాలను ఇవ్వకపోవడం సిగ్గుచేటని అన్నారు, ఇతర ప్రభుత్వ అధికారులలాగే గ్రామ పంచాయతీ కార్మికులకు కూడా నెల నెల జీతాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో చంద్రాములు, శ్రీను, ప్రేమరాజు రాము కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## షీటీమ్స్‌తో మహిళలకు, బాలికలకు, విద్యార్థినిలకు, భరోసా : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్ :** నారాయణపేట జిల్లాలో మహిళలు, విద్యార్థినిలు ఎవరైనా వేధింపులకు గురైన ర్యాగింగ్ ఈవ్ టీజింగ్ చేసిన వెంటనే జిల్లా షి టీమ్ పోలీసులను సంప్రదించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో, పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్ లలో కేజీబీవీ స్కూళ్లలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ మొదలగు వాటి పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది, ప్రతి కళాశాలలో స్టూడెంట్స్, లెక్చరర్స్ తో కలిసి యాంటీ ర్యాగింగ్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భగా ఎస్పీ మాట్లాడుతూ షీ టీమ్స్ ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తాయని తెలిపారు. షీటీమ్ కంప్లైంట్ %ు=% కోడ్ గురించి తెలియజేస్తూ ఆన్లైన్ ద్వారా ఎక్కడి నుండి అయిన పిర్యాదు చేసేందుకు ఉపయోగపడే ఈ షీటీమ్ కంప్లైంట్ %ు=% కోడ్ స్కానింగ్ పోస్టర్స్ ను జిల్లాలో బస్ లలో, బస్ స్టాండ్ లలో, సినిమా హాల్ లు, స్కూల్స్, కళాశాలలు, ఇతర ముఖ్యమైన, రద్దీ ప్రాంతాలలో అతికించబడి ఉంటాయని జిల్లాలో ఎవరైనా బాధిత మహిళలు షీటీమ్ కు పిర్యాదు చేయదలుచుకున్నప్పుడు ముందుగానే తమ మొబైల్ నందు %ు=% కోడ్ స్కానర్ ను కలిగి ఉండాలని తమ ఫోన్ తో పోస్టర్ పై ఉన్న %ు=% కోడ్ ను స్కాన్ చేయడం ద్వారా %ట్ట్రజూం://నత్.ంజూశీశ్రీఅఎవ.స్త్రశీజ.ఱఅ% అనే లింక్ వస్తుంది దీనిని క్లిక్ చేయగానే పిర్యాదు ఫోరం ఓపెన్ అవుతుంది. అందులోని పేరు, లొకేషన్ తదితర వివరాలను పూరించి సబ్మిట్ చేయగానే జిల్లా పోలీస్ కార్యాలయంలో షీటీమ్ సాఫ్ట్వేర్ విభాగానికి చేరుతుంది. అక్కడ నిరంతరం పర్యవేక్షించే సిబ్బంది ఎప్పటి కప్పుడు ఆన్లైన్ లో వచ్చే ఫిర్యాదులను స్వీకరించి ఆ లొకేషన్ కు దగ్గరలో ఉన్న పోలీస్ అధికారులకు ఫార్వర్డ్ చేయడం ద్వారా సంబంధిత అధికారులు లొకేషన్ కు చేరుకొని తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎలాంటి వేధింపులకైన గురయ్యే మహిళలు షీటీంకు పిర్యాదు చేయదలచుకునే మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, మహిళల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అంతే కాకుండా మహిళలను ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712670398,లకు ఫోన్ చేసి పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



**మక్తల్,మేజర్ న్యూస్:** జిల్లా యస్.పి యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మరియు సైబర్ నేరాగళ్ళ పట్ల జాగ్రత్తగా ఉండాలని మక్తల్ పట్టణంలో పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ బలరాం మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలు కారాదని గంజాయి డ్రగ్స్ మద్యం, ధూమపానం మొదలైనవి వాడటం వలన మానసిక శారీరక సమస్యలతో పాటు ఆర్థిక సమస్యలు ఏర్పడి దొంగతనాలకు పాల్పడి తద్వారా అసాంఘిక కార్యకలాపాలు చేస్తూ చివరికి ప్రాణాలు కూడా కోల్పోతున్నారు. యువత హత్తుప్రదార్థాలకు ఆకర్షితులై బానిసలు కావడం జరుగుతుంది. అనంతరం అనేక నేరాలకు పాల్పడడం జరుగుతుంది, చాలామంది డబ్బు లేక దొంగతనాలకు, దోపిడీలకు పాల్పడడం జరుగుతుంది మరియు అనేక రోగాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవడం జరుగుతుందని అందువల్ల ప్రజలకు వాటికి దూరంగా ఉండి మంచి అలవాట్లను అలవర్చుకోవాలని ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని వాట్సాప్, ఫేస్బుక్ లో వచ్చే లింకులను ఓపెన్ చేయరాదని, తక్కువ ధరకే ఆన్లైన్లో వస్తువులు దొరుకుతున్నాయని చాలామంది తెలియకుండా డబ్బులు పంపించడం జరుగుతుంది. ఆన్లైన్ రుణ యాప్స్ నుండి డౌన్లోడ్ చేసుకుని లోన్స్ తీసుకోవడం వలన వాళ్లు పెట్టే బాధలకు భరించలేక చాలామంది చనిపోవడం జరుగుతుందని అలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండి తోటి వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. సైబర్ నేరాలు నుండి మోసపోతే వెంటనే 1930, 100 డయల్ కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బలరాం, కానిస్టేబుల్స్ నరేష్, మనోహర్, హోమ్ గార్డ్ శ్రీహరి, యువత, తదితరులు పాల్గొన్నారు.

## బూత్ లెవల్ ఏజెంట్ శిక్షణ శిబిరానికి తరలివెల్లిన పెద్దమందడి కాంగ్రెస్ నాయకులు



**పెద్దమందడి,మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సి పెంటన్న యాదవ్ ఆధ్వర్యంలో, సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నాగర్‌కర్నూల్ బయలుదేరి వెళ్లారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నాగర్‌కర్నూల్‌లో కాంగ్రెస్‌పార్టీఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బిఎల్‌ఏల శిక్షణ శిబిరానికి పెద్దమందడి కాంగ్రెస్ నేతలు బిఎల్‌ఏలు బయలు దేరారు. పెద్దమందడి మండల అధ్యక్షుడు సి. పెంటన్న యాదవ్ మాట్లాడుతూ రాబోయే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి సెల్ కార్యదర్శి గట్టు మన్యం, గట్టు దయాకర్ పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గట్టు రాజు, కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ పెద్దమందడి మండలం లక్ష్మి కాంతరెడ్డి, రాజవర్ధన్ రెడ్డి, చెన్నకేశవులు, రఘువర్ధన్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, సురేష్, తిరుపతయ్య, బీచుపల్లి, రామ్‌సింగ్, శివరాజు, మల్లేష్, రవి బూత్ లెవెల్ ఏజెంట్లు నాగర్‌కర్నూల్ బయలుదేరి వెళ్లారు.

## ఇఫ్తార్ విందులు సోదరాభావాన్ని పెంపొందిస్తాయి

### - జడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య, మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్



**గద్వాల మేజర్‌న్యూస్ :** గద్వాల జిల్లా కేంద్రంలోని 28వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మోహిన్ పవిత్ర రంజాన్ మాసం సందర్బంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమాని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య, మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్ హాజరయ్యారు. ఈ సందర్బంగా సాముహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ సందర్బంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు రంజాన్ మాసం విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనుషులంతా సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గద్వాల టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇషాక్ శ్రీనాథ్ రెడ్డి బోరబండ వీరన్న రామకృష్ణ యూసుఫ్ మరియు ముస్లిం పెద్దలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాలు పై అవగాహన కార్యక్రమం



**గద్వాల మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ రితిరాజ్ ఆదేశాల మేరకు గద్వాల్ మండలం లోని పరుమాల గ్రామం నందు ఎస్సై పర్వతాలు అధ్వర్యంలో పోలీస్ కళాబృందం, బరోసా టీమ్ బృందం ప్రజలకు, యువకులకు రోడ్డు సేఫ్టీ, ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం వల్ల జరిగే అనర్థాలు గురించి, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, మూఢనమ్మకాలు, షీ టీమ్స్ గురించి, డయల్-100 ప్రాముఖ్యత గురించి, బాధిత మహిళలకు బరోసా కేంద్రం అందిస్తున్న సేవల గురించీ, పోలీస్ చట్టాల గురించి, సిఈఐఆర్ వినియోగం గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. షీ టీం గురించి మాట్లాడుతూ ఎవరైనా మహిళలు, విద్యార్థినీ లు వేధింపులకు గురైతే పోలీస్ షీ టీం నెం 8712670312 కు ఫోన్ కాల్ లేదా వాట్సప్ మెస్సేజ్ ద్వారా సమాచారం అందిస్తే వేధింపులకు గురి చేసే వారి పై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని,సమాచారం అందించిన వారి వివరాలను గోప్య%శీ%గా ఉంచుతామని అన్నారు. బరోసా సిబ్బంది మాట్లాడుతూ మైనర్ బాలికలను లైంగికంగా వేదిస్తే పోక్సో కేసులు నమోదు, తరువాత నిందితులకు జరిగే దుష్పలితాల గురించీ, బాధిత మహిళలకు బరోసా కేంద్రం అందిస్తున్న సేవల గురించి తెలియజేశారు. కళాబృందం సభ్యులు ప్రస్తుతం జరుగుతున్న పోకడలపై పాటల రూపంలో మాటల రూపంలో అవగాహన కల్పించారు. హెడ్ కానస్టేబుల్ రాదమ్మ, కళాబృంద%శీ% సభ్యులు కృష్ణ, రామాంజ నేయులు, బరోసా సిబ్బంది పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగికి పోస్టల్ బ్యాలెట్ తప్పనిసరి

### - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** పార్లమెంట్ ఎన్నికలలో విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యంపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి బి. యం. సంతోష్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, ముసిని వెంకటేశ్వర్లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ ముగిసిన వెంటనే సదరు ఉద్యోగులందరికీ తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందించే దిశగా అవసరమైన మేర అదనపు ఫారం 12 లు సిద్ధం చేసుకోవాలని, ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించే సమయంలో అవసరమైన మేర కంప్యూటర్లు ఏర్పాటు చేసి ఫారం 12 లు అందజేసి ఉద్యోగి ఆప్షన్ తీసుకోవాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఉద్యోగుల నుంచి ఫారం 12 తీసుకొని ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు ఒక ప్రత్యేక అధికారిని కేటాయించాలని, ఆన్ లైన్ లో నమోదు చేసిన ఫారం 12 లు సంబంధిత పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారుల వద్దకు వెళ్తాయని అన్నారు. పార్లమెంట్ నియోజకవర్గం హెడ్ క్వార్టర్ లో మే 3న, పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో మే 4 నుంచి మే 8 వరకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు స్వీకరించాలని తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారికి ఫారం 12 సమర్పించి ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది తమ ఓటు హక్కు పోస్టల్ బ్యాలెట్ ద్వారా పొందవచ్చని తెలిపారు. 85 సంవత్సరాల పైబడిన సీనియర్ సిటిజెన్లకు, దివ్యాంగులకు ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని ఎన్నికల కమీషన్ ప్రవేశపెట్టిందని, ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించు కోవాలనుకునేవారు ఏప్రిల్ 23 లోపు ఫారం 12 డి సమర్పించాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో దరఖాస్తులను పరిశీలించి ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునే అర్హులను ఏప్రిల్ 25 నాటికి ఎంపిక చేస్తారని, ఏ.ఆర్.ఓ లు షెడ్యూల్ రూపొందించి బూత్ స్థాయి అధికారుల ద్వారా ఇంటికి వచ్చే షెడ్యూల్ సమాచారం ఓటర్లకు అందించడం జరుగుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా ఎన్నికల అధికారి బి.యం. సంతోష్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ, ఎన్నికల విధి నిర్వహణ కారణంగా పోలింగ్ రోజు ఓటు వేసే అవకాశం లేని ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్స్ సదుపాయం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. 85 ఏళ్ళ వయస్సు గల వారు, దివ్యాంగులు దరఖాస్తు చేసుకుంటే వారి ఇంటి వద్దకు పోలింగ్ అధికారులు వచ్చి ఓటు వేసే అవకాశం కల్పిస్తారని ఏ తేదీ ఏ సమయంలో వచ్చేది ముందుగానే సమాచారం ఇవ్వాలని అధికారులకు సూచించారు. పోస్టల్ బ్యాలెట్లు, ఇంటి వద్ద ఓటింగ్ పొందడానికి ఫారం 12 డీ లను రిటర్నింగ్ అధికారికి ఏప్రిల్ 23 లోపు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. ఎన్నికలలో విధులు నిర్వహించే ఉద్యోగికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించే విధంగా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో రామచందర్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

## నీ ఓటుతో మోడీ గెలవాలి



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** శాంతినగర్ లోని భవాని ఫంక్షన్ హాల్ లో బిజెపి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం విజయవంతంగా బిజెపి నాయకులు నిర్వహించారు. ఈసారి మోడీ మరొకసారి ప్రధానమంత్రి కావాలని ఉద్దేశంతో అలంపూర్ ప్రజానీకం లక్ష ఓట్లు బిజెపికి వేసి మరొకసారి బిజెపి ప్రభుత్వాన్ని కేంద్రంలో స్థాపించడానికి ప్రతి కార్యకర్త కష్టపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోతుగంటి రాములు మాట్లాడుతూ అలంపూర్ రూపురేఖలు మార్చి అలంపూర్ అమ్మవారి దేవాలయ అభివృద్ధి , రోడ్డు రైలు మార్గాల నిర్మాణం బోయలను ఎస్టిల్లో చేర్చడం తదితర అంశాలు కేవలం కేంద్ర ప్రభుత్వం సహకరిస్తేనే జరుగుతాయి. కాబట్టి మోడీ ని గెలిపించి అభివృద్ధికి భాగం కావాలి .భారతదేశంలో అంతర్భాగంగా ఉన్న జమ్ము కాశ్మీర్ కి 370 ఆర్టికల్ ని రద్దు చేయడంతో అక్కడ పెట్టుబడులు పెరిగాయి త్రిపుల్ తలాక్ బిల్లును తీసుకొచ్చి ముస్లిం మహిళల పట్ల మోదీ దేవుడయ్యారు . మన ప్రాంతం పట్ల మన ప్రాంతానికి చెందిన వ్యక్తి కి ఉన్నంత అవగాహన బయట వ్యక్తికి ఇక్కడి సమస్యల పట్ల అవగాహన ఉండదు, అందుకే మన ప్రాంతానికి సంబంధించిన వ్యక్తి భరత్ ప్రసాద్ కి ఓట్లు వేసి అధిక మెజారిటీతో గెలిపించి మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ మాట్లాడుతూ చేనేత వర్గం సాయం పొందాలన్నా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందాలంటే భారతదేశంలో సమాంతర అభివృద్ధి చెందడానికి ఉన్న అవకాశం బిజెపికి ఓటు వేయడం తద్వారా మోదీని మరొకసారి ప్రధానిగా గెలిపించాలి ప్రస్తుత నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు పార్లమెంట్లో మాట్లాడి ప్రసాద్ పథకం కింద జోగులాంబ అమ్మవారి అభివృద్ధికి ప్రసాద్ పథకం కింద 100 కోట్లు మంజూరు చేయించడం జరిగింది. 35 కోట్ల పనులు పూర్తి చేయడం జరిగింది మిగతా పనులు పూర్తి కావాలంటే బీజేపీ అభ్యర్థిని అయిన నన్ను గెలిపించండి. నేను ఎంపీగా గెలిచిన తర్వాత చేనేత కార్మికుల సమస్యల గురించి పార్లమెంట్లో మోడీతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరిస్తా. భారతదేశాన్ని ప్రపంచంలో ఐదో ఆర్థిక శక్తిగా నిలబెట్టిన నరేంద్ర మోడీని మూడోసారి ప్రధానమంత్రిగా చేస్తే ప్రపంచంలో మూడవ ఆర్థిక శక్తిగా ఎదుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో తల్లోజు ఆచారి బీసీ కమిషన్ మాజీ సభ్యులు మాట్లాడుతూ కాంగ్రెస్ బి ఆర్ఎస్ పార్టీలకు ఓటు వేస్తే ప్రజలు వారి ఓటు దుర్వినియోగపరిచినట్టే ప్రభుత్వాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న బిజెపి కి ఓటు వేస్తే మాత్రమే అది విలువ అని అన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్ర రెడ్డి వనపర్తి అయ్యగారి ప్రభాకర్ రెడ్డి పురుషోత్తం రెడ్డి అసెంబ్లీ కన్వీనర్ తిరుమల్ రెడ్డి అధికార ప్రతినిధులు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీసు, కోర్టు డ్యూటీ సిబ్బంది సమన్వయంతో పని చేయాలి

### - జిల్లా అడిషనల్ ఎస్పీ రామదాసు తేజవత్



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** పోలీసులు, కోర్టు డ్యూటీ అధికారులు సమన్వయంతో పని చేసి నేరస్థులకు తప్పక శిక్ష పడేలా చూడాలని జిల్లా అడిషనల్ ఎస్పీ రామదాసు తేజవత్ అన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో కోర్టు డ్యూటీ నిర్వహించే కానిస్టేబుళ్లు, కోర్టు లైజనింగ్ ఆఫీసర్లతో అడిషనల్ ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్ట్ వారెంట్స్, సమన్స్, ఎంసీలు, వర్టికల్ గురించి పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న కోర్టు కానిస్టేబుల్ అధికారులు తమ విధిలో భాగంగా ఎప్పటికప్పుడు ఎన్‌బీడబ్ల్యూలు క్రమం తప్ప కుండా అమలు చేస్తూ నేరస్థులకు శిక్షపడేలా చేయాలని సూచించారు. ఇటీవల నేరస్థులకు కోర్టులలో శిక్షల ఖరారు శాతం పెరిగిందని, ఇందుకు కృషిచేస్తున్న పీపీలు, ఏపీపీలను అడిషనల్ ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. నిందితులపై స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైనప్పటినుంచి కేసు పూర్తయ్యే వరకు నిందితుల నేరాలను నిరూపించేందుకు అవసరమైన ఆధారాలు, సాక్ష్యాలు సేకరించి సాక్షుల వాంగ్మూలాలు కోర్టుకు సమర్పించడంలో కోర్టు కానిస్టేబుల్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్టికల్స్ ఇంచార్జ్ డీఎస్పీ కృష్ణ కిషోర్, వనపర్తి టౌన్ ఎస్సై జయన్న, మదనాపురం ఎస్సై, కోర్టు మానిటరింగ్ ఏఎస్ఐ భాషా, లైజనింగ్ అధికారులు, కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# పాలమూరును అభివృద్ధి చేసింది నేనే

## - రేవంత్ రెడ్డి లోకల్ కాదు ఆయన అభ్యర్థి లోకల్ కాదు
## - దేశం బాగుండాలంటే మళ్లీ మోడీ రావాలి  - కార్యకర్తల విస్తృత సమావేశంలో డీకే అరుణ



**మాగనూరు, మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ ఎన్నికల ప్రచారంలో స్పీడ్ పెంచింది. తాజాగా శనివారం మక్తల్ నియోజకవర్గంలోని మగనూరులో కృష్ణా, మగనూరు మండలాల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ, మాగనూరు పరిధిలో ఉన్న ప్రధాన సమస్యలను అరుణమ్మ దృష్టికి తెచ్చిన నేతలు.. పార్టీ అభ్యర్థి , అరుణమ్మ గెలుపునకు చేయాల్సిన పనులపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. మాగనూరులో బీజేపీ విస్తృత స్థాయి సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పై అరుణమ్మ ఘాటు వ్యాఖ్యలు చేశారు  రేవంత్ ఇంకా ప్రతిపక్ష నేతగా మాట్లాడుతున్నారు అని ప్రతి ఎన్నికల్లో డ్రామాలు చేయడంలో,మందిని మోసం చేయడంలో  ఆయన దిట్ట అయన లోకల్ కాదు.. ఆయన అభ్యర్థి లోకల్ కాదు ఇక్కడొచ్చి డ్రామాలు ఆడితే ప్రజలే బుద్ధి చెప్తారు.పాలమూరు బిడ్డగా పదవులు ఉన్నా..  లేకపోయినా.. పాలమూరు ప్రజలతోనే ఉన్నా.. ప్రజల కష్టసుఖాల్లో, అభివృద్ధిలోనూ నేనున్నా పాలమూరు బిడ్డగా మీ ముందుకొచ్చా ఆశీర్వదించండి.. అభివృద్ధిని చేసి చూపెడతానని దేశం కోసం మోడీ.. పాలమూరు కోసం అరుణమ్మ అనే నినాదాన్ని కార్యకర్తలు అంతా బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి ఎవరెన్ని కుట్రలు చేసినా మరోసారి ప్రధాని కాబోది మోడీనే అందులో నో డౌట్ బూత్ స్థాయికి కేంద్రం ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయికి తీసుకెళ్లాలి కేంద్ర ప్రభుత్వ పతకాల ఫలాలు అందుతున్న ప్రతి ఇంటికి చెప్పాలని ప్రజలకు అవగాహన కల్పించాలని ఈ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బి.ఆర్.యస్  కాంగ్రెస్ కేంద్రం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తున్నాయి అని ఆనాడు నేను అధికారంలో ఉన్నప్పుడు చేసిన ప్రతి అభివృద్ధిలోనూ నా కృషి ఉంది కాంగ్రెస్ వాళ్ళు ఏమి చేయలేదు కాబట్టి నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు ఓ ఆడబిడ్డగా నేనేమి అనలేను అని అనుకుంటున్నారేమో..? బిడ్డ ఖాబార్ధార్  అంటూ చిట్టెం నర్సి రెడ్డి బిడ్డగా.. అటు సత్య రెడ్డి కోడలిగా... భరత సింహా రెడ్డి భార్యగా నేను ఎప్పుడు ప్రజాసేవలోనే ఉంటాను ఉంటున్నాను అని అన్నారు నిరుపేదల కట్టెల పొయ్యి కష్టాలు చూసి చలించిపోయిన మోడీ ప్రభుత్వం ఉజ్వల గ్యాస్ కనెక్షన్స్ ఇచ్చాము అని మహిళా సంఘాలను రుణాలు, ముద్ర లోన్స్ ఇచ్చాము రైతులకు పెట్టుబడి సాయం ఆదిస్తున్నది మోడీనే రైతులకు ఎరువులపై ఏడాదికి 18000 అందిస్తున్నాం ఇచ్చిన మాట ప్రకారం.. అయోధ్యలో రామ మందిరం నిర్మానం చేపట్టి బాల రాముడిని సోంత ఇంట్లోకి చేర్చిన ఘనత మోడీ దే.. అని రామరాజ్యం రావాలంటే.. కొత్త యుగం సిద్దించాలంటే మోడీ మరోసారి ప్రధాని కావాల్సిందే అని భావి భారత వికాసం కోసం ప్రదాని మోడీ చేస్తున్న యజ్ఞంలో మనమంతా భాగస్వాములం అవుదాం అని అన్నారు. యం.ఆర్.పి.యస్ గత 30 ఏళ్లుగా చేస్తున్న పోరాటం ఫలించింది పాలమూరు అభివృద్ధిలో నేనున్నా పాలమూరు ప్రజల కష్టాలు తీర్చేందుకు కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, ఇతర ప్రాజెక్టల కోసం గద్వాల నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేశాను ఈ రోజు పాలమూరు ప్రజల సాగు, తాగు నీరు అందుతున్నాయి అంటే అది ఆనాడు ఆరునమ్మ చేసిన ఘనతే ఆనాడు నేనుపట్టుబట్టక పోతే.. పాలమూరు సర్వే జిఓ వచ్చేది కాదు.. పాలమూరు అభివృద్ధికి భీజం పడేది కాదు ఆ నాడు ఆర్.డి యస్ స్లుయిస్ మునివేతలో రైతుల ముందుండి రాయలసీమ రౌడీలతో పోరాడింది నేను బాజాప్తా మహబూబ్‌నగర్ పరిధిలో ఓట్లు అడిగే హక్కు నాకే ఉంది అని అన్నారు.రాష్ట్రంలో బి.ఆర్.యస్ పని అయిపొయింది అని బిడ్డ జైలుకుపోయింది, కొడుకుపై కేసు అయింది. అయ్య ఏటుపోతాడో తెలియదు దేశంలో కాంగ్రెస్ లేనేలేదు, అమలుకు నొచని హామీలతో కాంగ్రెస్ పబ్బం గడుపుతోంది రాష్ట్రం అప్పుల కుప్పలోకి జారిపోయిందని కాంగ్రెస్ చేతులెత్తేసింది అని  దేశంలో రాహుల్ ప్రధాని అయితే.అరుగ్యారంటీలు అమలు చేస్తారంట.. అయన ప్రదాని అయ్యేది లేదు.. ఇక్కడ అరు గ్యారంటీలు అమలు చేసేది లేదు కృష్ణా మక్తల్ పరిధిలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కొండయ్య, కర్ని స్వామి, గొల్ల నారాయణ, సోమశేఖర్ గౌడ్, బలరాం రెడ్డి, విద్యాసాగర్, కల్లూరి నాగప్ప, శ్రీనివాసులు, కనకరాజు,  వివిధ మండలాల బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మూడుగంటలు విద్యుత్ అంతరాయం

**నారాయణపేట, టౌన్ మేజర్‌న్యూస్:** నారాయణపేట మండలం కోటకోండ, కోల్లంపల్లి, చిన్న జట్రం 33/11 కే.వి. లైన్ వెంబడి ఉన్న చేట్ల కోమ్మలు తీగలకు అడ్డుగా ఉన్న వాటిని తోలగించేందుకు  చిన్న జట్రం, కొల్లంపల్లి ఉప విద్యుత్ కేంద్రంల్లో ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని గ్రామీణ ఏఈ సాయినాథ్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.  చిన్న జట్రం, లక్ష్మీపూర్, అంత్వార్, అయ్యావార్‌పల్లి, నల్లగుట్ట తాండా, వందర్ గుట్ట తాండా, పల్లి గుడ్లు తాండా, కోల్లంపల్లి, లింగం పల్లి, లింగం పల్లి తాండా గ్రామాల రైతులు, వ్యాపారస్తులు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు. అలాగే కోటకొండ 33/11 కే.వి పరిధిలోని బండగోండ, అభంగాపూర్, బోమ్మన్ పాడ్, తిర్మాలాపూర్, కోరుకొండ, మేకహనుమాన్ తాండ, ఊటకుంట తాండా, నెమళ్ళు పల్లి తదితర గ్రామాలకు మధ్యాహ్నం 2 గంటల నుండి మూడున్నర గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ తెలిపారు. కావున ఈ గ్రామాల ప్రజలు విద్యుత్ అంతరాయానికి సహకరించాలని గ్రామీణ ఏఈ కోరారు.




# నిబంధనల ప్రకారం అన్ని సరిగ్గా ఉంటేనే లే-అవుట్లు ఆమోదం




**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 105 అనుసరించి అన్ని నిబంధనలు పాటిస్తేనే లే అవుట్‌లు ఆమోదం పొందుతాయని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ అన్నారు. శనివారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి లే-అవుట్ కమిటీ సమావేశం జరిగింది. టీఎస్‌బి పాస్ ద్వారా మొత్తం 6 దరఖాస్తులు రాగా వాటిని కమిటీ ద్వారా క్షుణ్ణంగా పరిశీలించటం జరిగింది. అన్ని నిబంధనలకు లోబడి ఉన్న లే అవుట్లను ఆమోదించి నిబంధనల అనుసారం లేని వాటిని కమిటీ ద్వారా అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ తిరిగి పంపించారు. రోడ్లు, భవనాల శాఖ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్,  విద్యుత్తు, రెవెన్యూ అధికారులతో కూడిన కమిటీలో నిబంధనల ప్రకారం ఎలాంటి సౌకర్యాలు లే అవుట్లో ఉన్నాయో పరిశీలించటం జరిగింది. నిబంధనల ప్రకారం అంతర రోడ్లు, గ్రీనరి, మొక్కలు, ఎవెన్యు ప్లాంటేషన్, ఓవర్ హెడ్ ట్యాంకులు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్,  డ్రైన్ , సెప్టిక్ ట్యాంక్ , మాస్టర్ ప్లాన్, అప్రోచ్ రోడ్డు తదితర మొత్తం 18 రకాల సౌకర్యాలు అందుబాటులో ఉన్నయో లేవో పరిశీలించి  కమిటీ నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఈ ఈ పంచాయతీ రాజ్ మల్లయ్య, రోడ్లు భవనాలు శాఖ ఈ  ఈ  దేశ్యనాయక్ , ఇరిగేషన్ శాఖ నుండి మధుసూధన్, విద్యుత్ శాఖ నుండి వేణు, టౌన్ ప్లానింగ్ అధికారి బి. వరప్రసాద్, కొత్తకోట తహశీల్దార్ బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు సులభమైన పద్ధతిలో బోధించండి



**వడ్డేపల్లి ఉండవల్లి మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని ఆలంపూర్ చౌరస్తాలోని ప్రయాగ్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో జరిగిన అకడమిక్ ఎక్సపో కార్యక్రమానికి ఎమ్మెల్యే విజయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ విద్యార్థులకు స్కూల్ స్థాయిలో సులభమైన పద్ధతిలో పాఠాలను బోధించడం, ప్రయోగాలను గురించి పూర్తిగా వివరించడం ద్వారా విద్యార్థులు చూసిన,విన్న అంశాలను మార్చిపోవడానికి ఆస్కారం ఉండదని సూచించారు. అనంతరం విద్యార్థులు స్వయంగా తయారు చేసిన ప్రాజెక్టులను వీక్షించారు. వాటి సమాచారాన్ని విద్యార్థుల నుండి అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టులను గురుంచి వివరించిన విద్యార్థులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కలుగొట్ల పిఏసిఎస్ చైర్మన్ గజేందర్ రెడ్డి,జిల్లా మత్స్య సహకార సంఘం చైర్మన్ గోపాల్, బీఆర్ఎస్ నాయకులు రఘు రెడ్డి,చాంద్ బాషా,రఫీ ప్రయాగ్ స్కూల్ యాజమాన్యం,విద్యార్థులు పాల్గొన్నారు.

